విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 09, జనవరి 2025

జాయింట్ లైయబిలిటీ గ్రూపులు ఏర్పాటు చెయ్యాలి

ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంబులయ్య డిమాండ్

విశాలాంధ్ర-అనంతపురం : కౌలు రైతులందరికీ జాయింట్ లైబిలిటీ గ్రూపులు ఏర్పాటు చేసి భూయేసి మానులు తీసుకున్న రుణాలతో సంబంధం లేకుండా పంటరుణాలు అందించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎ.కాటమయ్య పి.జంబుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతపురంలోని సిపిఐ కార్యాలయంలో బుధవారం జిల్లా కౌలురైతుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కౌలురైతుల రక్షణ వారి సంక్షేమానికి నూతన చట్టం తీసుకొస్తామని హామీ ఇచ్చిందని ఏడు నెలలు పూర్తి అవుతున్న ఆచట్టం గురించి ప్రస్తావించకపోవడం దురదృష్టకరమన్నారు. సమగ్రమైన చట్టం లేకపోవడం వల్ల కౌలు రైతులు గుర్తింపు కార్డులు పొందలేకపోతున్నారని, తద్వారా పంట రుణాలు తీసుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. కౌలురై తులు పండించిన పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోలేక ప్రైవేట్ వ్యాపారస్తులకు అమ్ముకొని నష్టపోతు న్నారని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నూతన కౌలుచ ట్టాన్ని తీసుకు వచ్చి కౌలు రైతులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ ఆరు నెలల కాలంలో వందమంది పైగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడితే అందులో 99 శాతం కౌలు రైతులేనని వీరికి ఎక్స్ గ్రేషియా చెల్లించకపోవడం దుర్మార్గమ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆత్మహత్యలు చేసుకున్న భాదిత రైతు,కౌలురైతుల కుటుంబాలకు పది లక్షల రూపాయలు చొప్పున ఎక్సి గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా భూములేని కౌలురైతుల అందరికీ పెట్టుబడి సాయంఅందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఏమో కానీ కనీసం మద్దతు ధరలు కూడా దక్కని పరిస్థితి ఏర్పడిందన్నారు. ధాన్యం,కందులు పత్తి, వేరుశనగ తదితర పంటలకు కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వ విఫలమైందన్నారు. మద్దతు ధరల ప్రకారం ప్రభుత్వ ఏజెన్సీ లతో పాటు ప్రైవేటు వ్యక్తులు కూడా కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కరువు ప్రాంతాలుగా ప్రకటిం చిన అన్ని మండలాల్లో పంటలు వేసి దెబ్బతిన్న కౌలురైతులకు ఇన్పుట్ సబ్సిడీ, భీమా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో 31మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి తక్షణమే పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అతివృష్టి, అనావృష్టి వల్ల నష్టపోతున్న రైతాంగానికి పంట రుణాలను మాఫీ చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు డి.చెన్నప్ప యాదవ్, ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు నీల పాల రామకృష్ణ, వి.టి రామాంజనేయులు, రైతుసంఘం నాయకులు పి.వన్నారెడ్డి, వి.వెంకటరాముడు, రైతు మహిళ నాయకురాలు లలితమ్మ, టి.నాయణ స్వామి, రాము, రామంజనేయులు,గగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం కోసం రైతు ఆవేదన

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలం లోని కావేరిసముద్రం గ్రామంలో బుధవారం తాసిల్దార్ రజాక్ వలి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో కావేరి సముద్రం గ్రామానికి చెందిన రైతు గద్దం నాగేశ్వర్ రెడ్డి తన మెడలో ఒక బోర్డు వేసుకుని గత 5ఏళ్ల నుంచి నాకు న్యాయం జరగలేదంటూ ఏ అధికారి వద్దకు వెళ్లిన స్పందన లేదని, నాకు న్యాయం చేసి, నా భూమిని ఇప్పించాలంటూ రైతు నాగేశ్వర్ రెడ్డి మెడలో బోర్డు వేసుకుని రెవెన్యూ సదస్సులో కనిపించడంతో అక్కడున్న వారంతా అవాక్కయ్యారు. తహసీల్దార్ రజాక్ వలికి తన భూమిని పాస్ పుస్తకంలో ఎక్కించాలని వినతి పత్రం అందించగా అర్జీకి స్వీకరించిన అధికారులు విచారణ చేస్తామని రైతు నాగేశ్వర్ రెడ్డికి బదులిచ్చారు. అనంతరం రైతు నాగేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత 5ఏళ్ల నుంచి కార్యాలయాల చుట్టూ, అధికారుల చుట్టూ ఎన్ని మార్లు తిరిగినా ప్రయోజనం లేదన్నారు. చివరికి ప్రభుత్వం మారిన తరువాత విజయవాడకు వెళ్లి మంత్రి నారా లోకేష్, మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. అక్కడి నుంచి ఇక్కడికి నోటీసులు వచ్చాయన్నారు. కానీ ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదని వాపోయారు. న్యాయం జరగక పోతే సీఎం కార్యాలయం ముందరే ఆత్మహత్య చేసుకుంటాననని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ రజాక్ వలీ మీడియాతో మాట్లాడుతూ కావేరిసముద్రం సర్వే నెంబర్ 733లో 14.53 ఎకరాలు ఉందన్నారు. అందులో 13.20 ఎకరాలకు 7 మందికి పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పుడు మిగులు భూమి క్రింద 1.32 ఎకరాలు ఉందని మిగత విస్తీరణం కోసం 7మంది పట్టాదారులకు నోటీసులు ఇచ్చామని తెలిపారు. విచారణ చేసి న్యాయం జరిగేలా చూస్తానన్నారు.

అనంతను కరువు జిల్లాగా ప్రకటించాల్సిందే..

తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలి
జిల్లా రైతాంగాన్ని అన్ని విధాలా ఆదుకోవాలి
సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

విశాలాంధ్ర-రాప్తాడు : జిల్లాలోని 31 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని, వరుస కరువులతో అల్లాడుతున్న జిల్లా రైతాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలా ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ కోరారు. అనంతపురం జిల్లా రాప్తాడు మండల కేంద్రంలోని పామల్ల కొండప్ప సాగు చేసిన ఉలవ పంటను కేంద్ర కరువు బృందం సభ్యులు జయంతి కనోజియా, డాక్టర్ కే పొన్నుస్వామి, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ బుధవారం సాయంత్రం పరిశీలించారు. ఈసందర్భంగా కేంద్ర బృందానికి సి.జాఫర్‌తో పాటు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణస్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.శ్రీరాములు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కేశవరెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాకే నాగరాజుతో కలిసి వినతి పత్రం అందజేశారు. జాఫర్ మాట్లాడుతూ దశాబ్దాలుగా జిల్లాలో కరువు కరాళనృత్యం చేస్తున్నా అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఏ మాత్రం కరుణించడం లేదన్నారు. 2024 ఖరీఫ్ లో జిల్లాలో తీవ్ర వర్షాభావంతో 2,96,803 రైతులు,4,25,087హెక్టార్లలో వ్యవసాయ, ఉద్యాన పంటలు సాగు చేయగా పంట కీలక దశ అయిన సెప్టెంబరులో వర్షాలు రాకపోవడంతో లక్షల ఎకరాలలో వేసిన పంటలు అనావృష్టి, చీడపీడలతో పూర్తిగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అంతటా కరువు ఉంటే కేవలం నార్పల, అనంతపురం, విడపనకల్లు, యాడికి, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, రాప్తాడు మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించి మిగతా 24 మండలాలకు తీవ్ర అన్యాయం చేయడం చేశారన్నారు. రూ లక్షలు అప్పులు చేసి రబీలో కూడా రమారమి లక్ష హెక్టార్లలో పప్పు శెనగ, కంది, ఆముదం, పత్తి ఇతర చిరుధాన్య పంటలు సాగు చేసినా కూడా అకాల వర్షాలతో పెట్టిన పెట్టుబడులు కూడా చేతికందక రైతులు నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోయారన్నారు. అనంతపురం జిల్లా అత్యంత కరువు జిల్లా అయినందున కరువు సహాయక చర్యల్లో భాగంగా జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం రూ.10వేల కోట్లు కేటాయించి కరువు చర్యల ఉపశమనం కోసం నిధులు కేటాయించాలన్నారు. అనంతపురం జిల్లాలో పండ్ల తోటల అభివృద్ధి కోసం ఆర్టికల్చర్ హబ్, అగ్రికల్చర్, వాణిజ్య, ఉద్యాన పంటల కోసం గిడ్డంగి కేంద్రాలు, కొనుగోలు కేంద్రాలు కూడా నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేయాలన్నారు రైతుల పండించిన పంటల మద్దతు ధర కోసం స్వామినాథన్ కమిటీ సిఫార్సులు మేరకు సి ం 2 ప్లస్ రూ. 50 ప్రకారం మద్దతు ధరల చట్టాన్ని అమలు చేయాలి డిమాండ్ చేశారు. పంటల బీమాలో సమూల మార్పులు తీసుకురావాలన్నారు. ప్రభుత్వ రంగ బీమా సంస్థలకు బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించాలన్నారు. నాణ్యమైన విద్యుత్ ను రైతులకు అందించి, బోరు బావులకు మీటర్లు బిగించే ప్రక్రియను వెంటనే ఆపాలన్నారు. బిందు, తుంపర సేద్య పరికరాలను 90 శాతం సబ్సిడీతో ఇవ్వాలన్నారు. జీఎస్టి మొత్తాన్ని ప్రభుత్వమే భరించాలన్నారు.

కోల్డ్ స్టోరేజ్ ప్లాంట్లను ప్రభుత్వమే నిర్మించాలి
జిల్లా రైతుల సమస్యలపై కేంద్ర కరువు బృందానికి వినతి
ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మల్లికార్జున

విశాలాంధ్ర - అనంతపురం రూరల్ : అనంతపురం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటిస్తూ, జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మల్లికార్జున పేర్కొన్నారు. బుధవారం అనంతపురం రూరల్ మండలం మన్నీల లో కేంద్ర కరువు బృందం పర్యటించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి జంబులయ్య, జిల్లా కార్యదర్శి మల్లికార్జున కేంద్ర బృందానికి వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో గత సంవత్సరాలనుండి వర్షాల సక్రమంగా రాక వేసిన పంటలను పూర్తిగా నష్టపోతూ, దశాబ్దాలుగా కరువులు వెంటాడుతుందన్నారు. అనేక మంది రైతులు అప్పులు భారాల మోయలేక ఆత్మహత్య చేసుకుంటున్నరన్నారు. ఈ సంవత్సరం కూడా 2024-2025- వర్షాలు లేక అన్ని పంటలు జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన వేసిన అన్ని రకాల పంటలో పూర్తిగా నష్టపోయరన్నారు. పెట్టిన పెట్టుబడి రాని పరిస్థితి నెలకొందన్నారు. జిల్లాల 32 మండలాలు కరువు బారిన పడితే ప్రభుత్వం కేవలం ఏడు మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించడం దారుణమన్నారు. గత ఏడాది కష్టపైన పంటలకు నష్ట పరిహారం కూడా అందించలేదన్నారు. కరువు బృందాలు కరువు వచ్చినప్పుడు పర్యటిస్తు న్నప్పటికి ఎలాంటి చర్యలు చేపట్టలేదు ఏద్దేవా చేశారు. కావున నిత్యం కరువులు గురవుతున్న అనంతపురంజిల్లా రైతాంగాన్ని ఆదుకోవడానికి శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. కరువు జిల్లా అయిన అనంతపురాన్ని పదివేల కోట్ల ప్రత్యేక నిధులు ఇచ్చి రైతంగ ఆదుకోవాలని సూచించారు. అంతేకాకుండా జిల్లా పండించిన పంటలు నిల్వ చేసుకోవడానికి కోల్డ్ స్టోరేజ్ ప్లాంట్లను ప్రభుత్వమే నిర్మించాలన్నారు. అందులో భాగంగా అధికంగా పండించే పంట అయినటువంటి టమోట పంట చేతికందె సమయానికి ధర నిలకడ లేకపోవడం బాధాకరమని, ధర విషయంలో ప్రభుత్వం కలుగజేసుకొని రైతులకు న్యాయం జరిగేలా ధరను కల్పించాలన్నారు. రాయలసీమ ప్రజలు ఎక్కువగా హంద్రీనివా జలాలపై ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారని, ఎక్కువ జలాలను విడుదల చేసి రైతంగాన్ని కాపాడాలన్నారు. బ్యాంకులో రైతులకు ఉన్న అప్పులను వెంటనే రద్దు చేయాలన్నారు. 50 సంవత్సరాలు పైబడిన ప్రతి రైతుకు పదివేల రూపాయలు పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘంజిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు పి రామకృష్ణ, రైతు సంఘం నాయకులు ఎం రామకృష్ణ, ఎం.రమేష్, మ న్నేల వెంకట రాముడు, నాగేష్, ఓబిలేసు తదితరులు పాల్గొన్నారు.

రైతుల కళ్ళల్లో ఆనందం చూశా..

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలం కోమటి కుంట గ్రామంలో గరుకుచింతలపల్లి చెరువుకు హెచ్.ఎల్.సి కాలువ నీటిని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ నీటిని విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఎన్నడూ చూడని నీళ్లను చూస్తా ఉంటే రైతుల కళ్ళల్లో ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.గత రెండు మూడు నెలలుగా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం నీటిని విడుదల చేశామన్నారు. మాట ఇచ్చిన తర్వాత నిలబెట్టుకుంటామని, రైతుల సమస్యల పరిష్కారమే నా ముఖ్య ఉద్దేశం అన్నారు, రైతులంతా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లులో మహిళా సమాఖ్య ఏర్పాటు

విశాలాంధ్ర-గుంతకల్లు: ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య గుంతకల్లు లో బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పార్వతి ప్రసాదు పద్మావతి పాల్గొని నూతన కమిటీ చేశారు. గౌరవ అధ్యక్షురాలు శివమ్మ అధ్యక్షురాలు లక్ష్మీదేవి కార్యదర్శి మమధా ఆర్గనైజర్ సెక్రటరీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాబ్బి కోశాధికారి రత్నమ్మ కార్యవర్గం 19 కౌన్సిల్ 35 మందితో నూతన కమిటీ ఎన్నుకున్నారు. రసూల్బీ రామ లక్ష్మమ్మ ముంతాజ్ తస్లీమ్ మీనా కవిత వెంకటలక్ష్మి అక్కమ్మ శంషాద్ బేగం కమ్మక్క రాణి పుష్పలత బేగం కుల్లాయమ్మ బాగ్యవతమ్మ మాలిన్ బీ తదితరులు పాల్గొన్నారు.

ఆయన స్ఫూర్తిలో మేము సైతం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: ఒక చిరు ఉద్యోగగా విధులు నిర్వహిస్తూ నియోజకవర్గం వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననను పొందిన బద్దే నాయక్ సేవలను గుర్తించి మేము సైతం అంటూ తోటి ఉపాధ్యాయులు బుధవారం ఆయన సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆయన చేపట్టిన మోడల్ డీఎస్సీ నిర్వహణకు భాగస్వాములైతామని, నియోజకవర్గంలోని ఉపాధ్యాయులు మద్దతు తెలిపారు. రాబోవు రోజుల్లో ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాల్లో మా వంతు సహాయ సహకారాలు ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-గుత్తి : మున్సిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 10న నుంచి రిలే నిరాహార దీక్షలు చేపడుతు న్నట్లు పారిశుధ్య కార్మికులు,మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సంఘం నాయ కులు రాజా, సూర్య నారాయణ, ఆదినారాయణ ఆధ్వర్యంలో బుధవారం కమీష నర్ జబ్బర్ మియాకు వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ కార్మికులు మాట్లా డుతూ సమాన పనికి సమాన వేతనం అందించాలని, ఉద్యోగ భద్రత కల్పిం చాలని, గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 36న అమలు చేయాలని, విధులు నిర్వహిస్తూ కార్మికుడు కుటుంబంలో చనిపోతే ఒకరికి కుటుంబంలో ఉద్యోగం ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను తమకు వర్తించేలా తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం ఈనెల 10వ తేదీ నుంచి నిరాహార దీక్షలు ప్రారంభిస్తామని, వాటిపై మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మిక సంఘం అధ్యక్షుడు.ఎస్.రాజా, ఉపాధ్యక్షుడు ఎస్.మురళీ, కార్యదర్శి కె.రవి శంకర్, ఉప కార్యదర్శి కె.ఆదినారాయణ, ఉప కార్యదర్శి ఈ.నం సింహా,రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉజ్వల భవిష్యత్ కోసమే కిశోరి వికాసం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: యుక్త వయసులో ఉన్న బాలి కలు, మహిళల ఉజ్వల భవిష్య త్తుకు కిశోరి వికాసం కార్య క్రమం ఎంతో దోహదపడు తుందని కణేకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ లక్ష్మీప్రసన్న,ఎస్ఐ నబిరసూల్, ఎంపీడీఓ దాసనాయక్, ఈఓపీఆర్డీ దాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కిశోరి వికాసం మండల స్థాయి శిక్షకుల శిక్షణ తరగతులకు వారు హాజరయ్యారు. ఈ సందర్భాంగా వారు మాట్లాడుతు రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులతో పాటు భాధ్యతలను కూడా పిల్లలకు తెలియజేయాలన్నారు. మహిళా సాధికారత, మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఎస్ఐ నబిరసూల్ మాట్లాడుతు బాల్యం నుంచి యుక్త వయసు వరకు ఎవరి నుంచి మోసపోకుండా కిశోరి బాలికలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈఓ వీరన్న, వైద్యాధికారి మల్లేశ్వరి, సూపర్వైజర్లు గీతా, శాంతబాయి తదితరలు పాల్గొన్నారు.

రక్తదానం చేద్దాం.. ప్రాణాలను కాపాడుదాం

విశాలాంధ్ర - జెఎన్టియు ఏ: రోడ్డు ప్రమాదాలు, విపత్కర పరిస్థితులలో తోటి వారికి రక్షణగా రక్తదానం చేద్దాం ప్రాణాలను కాపాడుదామని అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా.ఎన్ రామమూర్తి పేర్కొన్నారు. కళాశాల, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్తంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం ఇంజనీరింగ్, ఎంబీఏ, పాలిటెక్నికల్ విద్యార్థులు రక్తదానం చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ మెడికల్ ఆఫీసర్ శంకర్ గౌడ్ మాట్లాడుతూ రక్తదానం, సామాజిక సేవా కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని సమాజంలో ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితుల్లో అండగా నిలవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నైపుణ్య అభివృద్ధి డైరెక్టర్ ఎం సురేంద్ర నాయుడు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీలు చేపట్టిన పోలీసులు

విశాలాంధ్ర-గుత్తి:పట్టణం ఎన్టీఆర్ కూడలి వద్ద బుధవారం సాయంత్రం సీఐ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఎస్ఐ ఆశ,సురేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అధిక లోడుతో వెళ్తున్నా వాహనాలను, లైసెన్స్ లేని వాహనాలను ఆపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వాహనాలలో పెట్రోల్ తీసుకువెళ్లకూడదని వాహనదారులకు హెచ్చరించారు. అనంతరం పత్రాలు సరిగా లేని వారికి జరిమాన విధించారు.

సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ ప్రాజెక్ట్ ఎగ్జిబిట్ పోటీలకు ఎంపికైన అనకాన్ హాల్ విద్యార్థినులు

విశాలాంధ్ర-కణేకల్లు: వృద్దుల కోసం మల్టీ యుటిలిటీ వాకింగ్ స్టిక్ అనేది వృద్ధులకు మరియు రోగులకు అనేక విధాలుగా ఉపయోగపరమైన ఈ పరికరం గుర్తింపు పొందిన దీనిని తయారుచేసిన గీతారెడ్డి ,మహాలక్ష్మి విద్యార్థులకు సదరన్ ఇండియా సైన్స్ పేరు ప్రాజెక్టు ఎగ్జిబిలిటీ రాష్ట్రస్థాయిలో వీరిని గుర్తించి బి. శ్రీనివాస రావు ప్రాజెక్ట్ ఆఫీసర్ సర్వ శిక్ష ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, యస్.సి.ఆర్.టి. డైరెక్టర్ క్రిష్టా రెడ్డి గార్ల చేతుల మీదుగా జ్ఞాపిక మరియు ప్రశంసా పత్రాలు అందుకుంటున్న కనేకల్ మండలం పరిధిలో ఉన్న హనకనహాల్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థినులు గీతా రెడ్డి, మహాలక్ష్మి. వీరు సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ ప్రాజెక్ట్ ఎగ్జిబిట్ రాష్ట్ర స్థాయి పోటీల్లో గ్రూప్ కేటగిరీలో ద్వితీయ స్థానంలో నిలిచి పాండిచ్చేరిలో జరిగే జాతీయ స్థాయి సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ ప్రాజెక్ట్ ఎగ్జిబిట్ పోటీలకు ఎంపిక అయ్యారు. వీరికి మార్గదర్శక ఉపాధ్యాయులుగా మేడా ప్రసాద్ వ్యవహరించారు.

కోడిపందేలు, పేకాట ఆడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-అనంతపురం క్రైం: సంక్రాంతి పండుగ సందర్భంగా సాంప్రదాయ క్రీడల పేరుతో జిల్లాలో ఎక్కడైనా కోడిపందేలు, పేకాట ఆడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ జగదీష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు . సంక్రాంతి పండుగ పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు . గ్రామాల్లో కోడిపందేలు, పేకాట నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జూద క్రీడలు కాకుండా సాంప్రదాయ ఆటలు ఆడుకోవాలని ఎస్పీ సూచించారు. జూదం వ్యసనాలతో ప్రజల జీవితాలను నాశనం చేసుకోవద్దని హితువు పలికారు. కోడి పందేల జూదరులు, కోడి కత్తులు తయారీదారులు ,పేకాట నిర్వహకులపై ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. అలాంటి వారిపై గట్టి నిఘా ఉంచామన్నారు. పందేలు నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆట వస్తువులు పంపిణీ

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలం మండలం లోని మహాత్మా జ్యోతి బా పూలే స్కూల్ నందు స్పోర్ట్స్ కెటిఎస్‌ను బుధవారం రాయదుర్గం రూరల్ సీఐ వేంకట రమణ పంపిణీ చేశారు ఈ సందర్భంగా సిఐ విద్యార్థులతో మమేకమై విద్యార్థులు చదువులోనూ, ఆటలోనూ మంచి ప్రావీణ్యత కలిగి స్కూలుకు, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తెచ్చే లాగా ఉత్తమ పౌరురాలుగా నిలవాలని ఏదైనా సమస్య ఉంటే పోలీసులను ఎల్లవేళలా సంప్రదించవచ్చు విద్యార్థులకు తెలిపారు. ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డి గంగన్న ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీవాసుల నీటి ఎద్దడిని తీర్చిన నాయకులు

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని కొండ కింద జెసి బోరు పైపులైను మరమ్మత్తులకు గురి కావడంతో, నీటి ఎద్దడి నెలకొందని కాలనీవాసులు బుధవారం టిడిపి నాయకులకు తెలియజేయడంతో మండల కన్వీనర్ గుర్తి రుద్రమ నాయుడు ఆదేశాల మేరకు టీడీపీ బీసీ సంఘం ఉపాధ్యక్షుడు తెల్లాకుల వెంకటేష్, తెలుగు యువతఅధ్యక్షుడు పామి శెట్టి గోపి ఐటీడీపీ అధ్యక్షులు దామినేని నరసింహ చౌదరి. తెలుగుదేశం కార్యకర్త ఎల్లపు వెంకటాద్రి ఈ కార్యక్రమంలో పైపులైను స్వంత ఖర్చులతో మరమ్మతులు చేయించారు.

మున్సిపల్ ఉద్యోగులకు రక్షణ కల్పించండి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: కళ్యాణదుర్గం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఒక ప్రభుత్వ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తుంటే కొంతమంది దాడులకు పాల్పడుతున్నారని మా ఉద్యోగాలకు భద్రత కల్పించాలని మున్సిపల్ ఉద్యోగులు బుధవారం పట్టణంలో నిరసన ర్యాలీ చేపట్టారు. మున్సిపల్ కార్యాలయం నుంచి వందలాదిమంది ఉద్యోగులు కార్మికులతో ర్యాలీ నిర్వహించి ఈ సర్కిల్లో మానవారంగా ఏర్పడి అనంతరం వారు మాట్లాడుతూ పట్టణాభివృద్ధి కోసం విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ పై వైఎస్ఆర్సిపి నాయకులు హరి ఆయన అనుచరులు దాడి చేసే విధంగా తెలుగు భాషలో చెప్పడానికి వీలుకాని మాటలతో ఒక కమిషనర్ పైనే ఇలా చేస్తే క్రింది స్థాయి ఉద్యోగులు ఎలా పని చేయాలో మాకు అర్థం కాలేదు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు మున్సిపల్ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

హాస్పిటల్ అభివృద్ధికి కృషి చేద్దాం

విశాలాంధ్ర-శెట్టూరు: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అందరూ కలిసి అభివృద్ధి చేద్దామని హెచ్డిఎఫ్సి చైర్మన్ శ్రీమతి లక్ష్మీదేవి, ఇంచార్జ్ ఎంంటిఓ రఘు రామారావు పేర్కొన్నారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ తరుణ్ సాయి ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ బిల్డింగులో లీకేజ్ కావడం పుచ్చు లూడిపోవడం విద్యుత్ సమస్యతో ఏం కంప్యూటర్ సిస్టం పని చేయక పోవడం డ్రైనేజ్ లేకపోవడం వల్ల వర్షం నీటితో కాంపౌండ్ అంత నిండిపోవడంతో సమావేశం ఏర్పాటు చేసిన కోసం సమావేశం భవనం నిర్మించాలని ప్రాథమిక ఆరోగ్య సమస్యలపై ప్రతిపాదించి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు త్వరగా పరిష్కారం కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సర్పంచ్ కుమార్, సోమనాథ్ రెడ్డి, విరుపాక్షి సిహెచ్ఓ శోభలత, యు డి సి ఆదిలక్ష్మి, ఫామ్సిస్ట్ యామిని జ్యోతి, ల్యాబ్ టెక్నిషన్ మంజునాథ్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపడతాం

విశాలాంధ్ర-శింగనమల : రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు శింగనమల, గార్లదిన్నె,నార్పల పోలీసు అధికారులు, సిబ్బంది మట్కా, పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాలపై గట్టి నిఘా వుంచినట్లు శింగనమల సీఐ కౌలుట్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా సీఐ కౌలుట్లయ్య మాట్లాడుతూ పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజల బతుకులను ఛిద్రం చేస్తున్న మట్కా, పేకాటాలపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు.

విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ

విశాలాంధ్ర-యాడికి:మండల పరిధిలోని వేములపాడు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థినులు 10మందికి, రాయల చెరువు ఎస్ బీ ఐ సిబ్బంది సైకిల్లు ఉచితంగా గురువారం అందజేశారు. సిబ్బంది ఔదార్యం కొనియాడుతూ చిన్నారుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ఎస్‌బిఐ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ఎలాంటి వేధింపులకు తావు లేకుండా చూస్తాం

సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురండి

హిందూపురం ఏడిఏ హల్తాప్ అలీ ఖాన్ వెల్లడి

విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర–లేపాక్షి : నియోజకవర్గ పరిధిలోని ఏ వ్యవసాయ కేంద్రాలలోనైనా కిందిస్థాయి సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించిన అసభ్యంగా మాట్లాడిన తమ దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటామని హిందూపురం వ్యవసాయ శాఖ ఏడి ఏ అల్తాఫ్ అలీ ఖాన్ వెల్లడించారు. బుధవారం ప్రచురణ అయిన వ్యవసాయ క్షేత్రంలో రాబందులు అనే సిరికకు స్పందించిన ఆయన ఫోన్ ద్వారా విశాలాంధ్రతో మాట్లాడుతూ వేధింపుల విషయమై గోరంట్ల ప్రత్యేక విచారణ జరుగుతుందని హిందూపురం చిలమత్తూరు లేపాక్షిలో అలాంటి సంఘటనలు ఎక్కడైనా ఉంటే వాటిపై దృష్టి పెట్టడమే కాకుండా అవగాహన కల్పిస్తామన్నారు. ఎవరైనా కిందిస్థాయి ఉద్యోగులను వివిధ రకాలుగా వేధిస్తున్నట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆరోపణలు ఉన్న మాట వాస్తవమేనని అయితే కొంత మంది ఉద్యోగులు పనిచేయడంలో నిర్లక్ష్యం వహించి పని పూర్తి చేయాలని ఒత్తిడి చేస్తే అనేక విధాలుగా మాట్లాడుకోవడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి వేధింపులకు తవులేకుండా రెండు మూడు రోజుల్లో డివిజన్ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడటం జరుగుతుందని తెలిపారు.

సీసీ రోడ్డు ఏర్పాటుకు భూమి పూజ

విశాలాంధ్ర–అమరాపురం: మండల పరిధిలో ఆలదపల్లి గ్రామం నందు సిసి రోడ్డు నిర్మాణం బుధవారం టీడీపీ మండల కన్వీనర్ గణేష్, మాజీ సర్పంచ్‌లు పాండు రంగప్ప, చంద్రప్పతదితరులు సమక్షంలో భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామంలోనూ సిసి రోడ్ల ఏర్పాటుకు గాను కృషి చేయడంతో అందులో భాగంగా ఆలదపల్లికి 5లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసి సిసి రోడ్డుఏర్పాటుకు కృషి చేస్తున్న ట్లువారు తెలిపారు. మాజీ ఎంపిటిసి నరసింహప్ప, డీలర్ దేవరాజ్,గిరిరాజు, తిప్పే స్వామి తదితరులు పాల్గొన్నారు.

కరువు నిర్మూలనకు శాశ్వత పరిష్కారం చూపాలి

సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదించి న్యాయం చేస్తామని కేంద్ర బృందం హామీ

విశాలాంధ్ర – తాడిమర్రి : సత్యసాయి జిల్లాలో అత్యంత వెనుకబడి తీవ్ర కరువు మండలంగా ప్రకటించబడిన తాడిమర్రి మండలాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కరువును నివారించేందుకు శాశ్వత పరిష్కారం చూపాలని కేంద్ర బృందానికి రైతులు రైతు సంఘాలు ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు మొరపెట్టుకున్నారు. బుధవారం మండలములో పర్యటించిన కేంద్ర బృందం సభ్యులు కే పొన్ను స్వామి,(డైరెక్టర్ ఆఫ్ ఆయిల్ సీడ్స్) డాక్టర్ జయంతి కనూజియా(సెక్రటరీ రూరల్ డెవలప్మెంట్) మండల కేంద్రంలోని దర్గా సమీపంలో గంగులకుంట గోపాల్ రెడ్డి సాగుచేసిన జొన్న పంటను అలాగే ఎర్ర గంగు భాస్కర్ నాయుడు సాగుచేసిన ఉలవ పంటలను పరిశీలించారు. మండల పర్యటనకు వచ్చిన కేంద్ర బృందానికి రైతులు అధికారులు రాజకీయ పార్టీల నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర బృందం రైతులతో ముఖాముఖి చర్చా వేదికను ఏర్పాటు చేసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ సత్యసాయి జిల్లాలో అత్యంత కరువు మండలం అయిన తాడిమర్రి మండలాన్ని అన్ని విధాల ఆదుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలని గత కొన్ని సంవత్సరాలుగా తీవ్ర వర్షాభావంతో పంటలు పండక కొద్దో గొప్పో పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన తాడిమర్రి మండలంతో పాటు జిల్లాలోని అన్ని మండలాల్లోనూ కరువు కాటకాలు కరాల నృత్యం చేస్తున్నాయని కావున జిల్లాలోని 32 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి ఆదుకోవాలని కోరారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో కరువును శాశ్వతంగా నిర్మూలించాలంటే హంద్రీనీవాను పూర్తి చేసి వాటి ద్వారా సత్యసాయి జిల్లాలోని రెండు లక్షల అరవై వేల ఎకరాలకు నీరు అందించినప్పుడే కరువు నిర్మూలనకు సాధ్యపడుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న మాట్లాడుతూ తాడిమర్రి మండలంతో పాటు సత్య సాయి జిల్లాలోని మొత్తం 32 మండలాలు గత కొన్ని సంవత్సరాలుగా అతివృష్టి అనావృష్టి వల్ల రైతులు సాగు చేసిన పంటలు పూర్తిగా దెబ్బతిని కోలుకోలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని తిరిగి పంటలు సాగు చేసుకోవడానికి చేతిలోచిల్లిగవ్వ కూడా లేక ఆర్థిక సహాయం కోసం ప్రభుత్వాల వైపు ఆశగా ఎదురు చూస్తున్నారని అన్నారు. గతంలో కేంద్ర కరువు బృందం జిల్లాలో పర్యటించి 1000 కోట్లు మంజూరు చేయడం జరిగిందని కానీ ఆ 100 కోట్లు ఏ ప్రాంతానికి సరిపోక రైతులకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ వర్గాల నుండి వచ్చిన వినతులను సావధానంగా విన్న కేంద్ర బృందం సభ్యులు మాట్లాడుతూ మండలంలో కరువు తీవ్రంగా ఉందని వీటిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదికలు పంపి కరువు నివారణ కోసం తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఏ మహేష్, జిల్లా వ్యవసాయ అధికారి వై వి సుబ్బారావు, జిల్లా ఉద్యానవన అధికారి జి, చంద్రశేఖర్, జిల్లా ప్రణాళిక అధికారి విజయకుమార్, జిల్లా పట్టు పరిశ్రమ అధికారి పద్మమ్మ, ఏపో రమాదేవి ఉపాధి హామీ పీడీ విజయ్ ప్రసాద్, ఏపీఎంఐపి పిడి సుదర్శన్, తాసిల్దార్ భాస్కర్ రెడ్డి ఎంపీడీవో వెంకటరంగారావు ధర్మవరం సిపిఐ కార్యదర్శి ముసుగు మధురైతుసంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య తాడిమరి మండల కార్యదర్శి ఇవన్ని జాగ్రత్తగా లక్ష్మీనారాయణతోపాటు మండల స్థాయి అధికారులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలలో విద్యార్థిని

విశాలాంధ్ర–లేపాక్షి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పులమతి లేపాక్షి మండలం పాఠశాలకు చెందిన బి వైష్ణవి జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14 బాలికల రబ్బీ నందు రాష్ట్ర జట్టుకు ఎంపిక కాబడి జాతీయ స్థాయి పోటీలు బీహార్ రాష్ట్రంలో పాట్నా నందు జనవరి 2 నుండి జనవరి 4వ తేదీ వరకు జరిగాయి. ఈ పోటీలలో పాల్గొన్న బి.వైష్ణవి 9వ తరగతి విద్యార్థినికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించినట్టు పిడి రామాంజనేయులు తెలిపారు.

వృత్తి విద్యా కోర్సులు బాలికల భవిష్యత్తు

విశాలాంధ్ర–ధర్మవరం: వృత్తి విద్యా కోర్సులు బాలికల భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడుతూ వారి భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుందని జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ సుమన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా జీవి ఈ జెడ్పి గర్ల్స్ హై స్కూల్ (గడ్డం వెంకటమ్మ ఎతిరాజులు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల) తొమ్మిదవ, పదవ తరగతిలోని బాలికలను 104 మందిని ఎంపిక చేసుకొని వారి కోరిక మేరకే వృత్తివిద్యా కోర్సులను నేర్పడం జరుగుతుందని తెలిపారు. ఫ్యాషన్ డిజైన్ బ్యూటీ వెల్నెస్ అనే కోర్సులను గత ఆరు సంవత్సరాలుగా నేర్పడం జరుగుతోందని తెలిపారు. ముమ్ముందు కూడా మా పాఠశాల మరింత వృత్తి విద్యా కోర్సులో అభివృద్ధిని సాధిస్తుందని వారు తెలిపారు.

రహదారి పనులు వేగవంతం

విశాలాంధ్ర–చిలమత్తూరు: మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ నుండి తుమ్మలకుంట రహదారి వరకు పనులు వేగవంతమైనాయి. ఈ సందర్భంగా జెడ్పిటిసి అనూష మామ నాగరాజు యాదవ్ మాట్లాడుతూ మండలంలో పలు తారు రహదారులు, బిటి రోడ్డు పనులు చేస్తున్నానన్నారు. ఎమ్మెల్యే అదేశాలు మేరకు నాణ్యమైన రహదారులను వేస్తూ తరగతిన పూర్తి చేస్తానన్నారు. ఈ రహదారుల విషయంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రత్యేక పారిశుధ్య పనులు

విశాలాంధ్ర – హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని తూముకుంట పంచాయతీ తూముకుంట గ్రామంలో జిల్లా పంచాయతీ అధికారిణి సమతా రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం పంచాయతీ సర్పంచ్ టిఎల్. రత్నమ్మ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమం అదనపు పారిశుద్ధ కార్మికుల ద్వారా పారిశుద్ధ పనులను చేయించారు. తూముకుంట గ్రామంలో పిచ్చి మొక్కలు తొలగించుట, డ్రైనేజ్ కాలువలు పరిశుభ్రపరచడం, దోమల పిచికారి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కెంచరాయప్ప, సర్పంచ్ టిఎల్ రత్నమ్మ, చెరుకు దేశం పార్టీ నాయకుడు చిన్న వీరప్ప,పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండరు ఆవిష్కరణ



విశాలాంధ్ర – అగళి : విశాలాంధ్ర క్యాలెండరును బుధవారం జడ్పీటీసీ ఉమేష్ ఆవిష్కరించారు.మండల నాయకులతో కలిసి జడ్పీటీసీ ఉమేష్ జ్యువలరీ దుకాణం లో ఆవిష్కరణ చేపట్టారు. ఈసందర్భంగా జడ్పీటీసీ ఉమేష్ మాట్లాడుతూ విశాలాంధ్ర పత్రిక స్థాపించి 7 దశబ్దాలు కాలంలో ప్రజాసమస్యలు పరిష్కరించడంలో ముందు వరస లో ఉందని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అమలు పరస్తున్నా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. నిజాలను నిర్భయంగా రాయడంలో విశాలాంధ్ర పత్రికకు సాటిలేదన్నారు. మాజీ ఎంపీపీ నరసింహప్ప మండల ప్రధాన కార్యదర్శి జయప్ప జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు కె. ఎన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలో కదిరి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర–కదిరి: రాష్ట్రస్థాయి పాలీ టెక్ ఫెస్ట్ 2024–25 పోటీలో కదిరి విద్యార్థుల ప్రతిభ కనపరిచ్చినట్లు ప్రిన్సిపాల్ రమా తెలిపారు. రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన పాలీ టెక్ ఫెస్ట్ 2024–25 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఫైనల్ ఇయర్ ఆటోమొబైల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రదర్శించిన ఫైర్ ఫైటింగ్, రోబోట్ వినూతన ఆవిష్కరణకు రాష్ట్ర వ్యాప్తంగా మూడో బహుమతి కి ఎంపిక కావడం ఆనందంగా ఉందని ఆమె తెలిపారు.రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు చేతుల మీదుగా 25 వేల రూపాయలు నగదు మెరిట్ సర్టిఫికెట్ ను కే.మణికంట,జి.యువరాజు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కే.రమా ఆటోమొబైల్ ఇంజనీరింగ్ హెడ్.ఎం,చంద్రశేఖర్ రెడ్డి కళాశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

మెనూ ప్రకారం భోజనం.. హుష్ కాకి

- ఏపీ ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహంలో మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం
- డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తం.. రోగాల పాలవుతున్న బాలికలు
- విద్యార్థుల అగచాట్లు పట్టించుకునేవారే కరువు
- సమస్యలపై ప్రశ్నిస్తే విద్యార్థి సంఘాలకు బెదిరింపులు

విశాలాంధ్ర–పుట్టపర్తి : పేదింటి బిడ్డలకు వసతి సౌకర్యాలతో కూడిన చదువులు అందిస్తామని ఒకవైపు పాలకులు పదేపదే చెబుతున్నారు. కాని ఉన్నతాధికారుల పర్యవేక్షణలోపంతో వసతి గృహాలు సమస్యల వలయంలో చిక్కుకున్నాయి. సమస్యలు తిష్ట వేశాయి. బాధ్యతలు నిర్వహిస్తున్న వారి స్వలాభాల కారణంగా శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి మండలం జగరాజుపల్లిలోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు వసతి సౌకర్యాలు లేక నాణ్యమైన ఆహారం అందక అనేక అగచాట్లు పడుతున్నారు. వందమంది విద్యార్థినులు చదువుకుంటున్న ఆదర్శ పాఠశాలలో గదులకు గడియలు లేకపోవడంతో విద్యార్థులు భయం భయంగా గడుపుతున్నారు. పాఠశాల వెనుక వైపు చెత్తాచెదారం పేరుకుపోయి దోమలకు ఆవాసంగా మారి రోగాలు వ్యాప్తి చెందుతున్నాయి. కిటికీలకు తలుపులు లేకపోవడంతో చలికాలం విద్యార్థినులు వణికిపోతున్నారు. చల్లటి నీటితో స్నానాలు చేయలేక ఇబ్బంది పడుతున్నారు. డ్రైనేజ్ వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నం అవడంతో డ్రైనేజ్ మొత్తం వసతిగృహం వెనుక భాగాన పొంగిపొర్లుతోంది. మురుగుదొడ్లు దుర్వాసన వెదజల్లడంతో ముక్కుపుటాలు అదిరిపోతున్నాయి. నివసించదానికి యోగ్యమైన పరిస్థితులు అక్కడ కనిపించడమే లేదు. విద్యార్థులు బాధలు వర్ణనాతీతం.

పక్కదారి పట్టిన మెనూ భోజనం.....

పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిను లకు మెనూ ప్రకారం తప్పనిసరిగా భోజనం వడ్డించాల్సి ఉన్నా ఒక్కరోజు కూడా మెనూ పాటించడం లేదు. ప్రతిరోజు ఉడికి ఉడకని అన్నం వండి వడ్డిస్తుండడంతో ఆ ఆహారం తినలేక బయట ఎవరికీ చెప్పుకోలేక విద్యార్థినులు సతమతమవుతున్నారు. చేసిన అన్నం సగం తింటూ సగం బయట పారబోస్తున్నారు.

విద్యార్థి సంఘాల నాయకులు తనిఖీలు మరిన్ని సమస్యలు బహిర్గతం...

విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మహిళలు పాఠశాలను తనిఖీ చేయగా అక్కడ చదువుకుంటున్న విద్యార్థులు సమస్యలపై నిట్టూర్చారు. తమ బాగోగులు పట్టించుకునే వారెవరూ లేరని,చలికి వణికి పోతున్న సమస్యలతో సతమతమవుతున్నా విద్యార్థులు పెట్టింది తిని ఉంటున్నామన్నారు. పాఠశాలలో వస్తువులు కూడా మాయమైపోతున్నాయని భయం భయంగా నిజాలు బయటపెట్టారు. స్నానపు గదులకు గడియలు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని ఆవేదన చెందారు. పాఠశాల వెనుక వైపు కుప్పలు కుప్పలుగా చెత్తాచెదారం పేరుకుపోయి దోమలు వృద్ధి చెంది రోగాలు వస్తున్నాయని వాపోయారు. మలేరియా, డెంగ్యూ వంటి ప్రాణాంతకమైన జ్వరాలు ప్రబలుతున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడే ఉండి చదువుకుందామంటే మౌలిక వసతుల లేమితో ఇబ్బంది పడుతున్నామని, ఇంటికి వెళ్దామంటే పేదరికం వెంటాడుతోందని కన్నీటి పర్యంతమయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలి

జగరాజుపల్లి వద్ద ఉన్న ఆదర్శ పాఠశాల వసతి గృహం సమస్యల వలయంలో చిక్కుకుంది. అక్కడ పరిస్థితులు మా మహిళ నాయకులు చూసి ఎంతో చలించిపోయారు. బాలికలు మౌలిక వసతులు లేకపోవడంతో సతమతమవుతున్నా ప్రిన్సిపల్ రమేష్ బాబు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు తినే ఆహారం అధ్వానంగా ఉందన్నారు. ఉడికీ ఉడకని అన్నం, నీళ్ల సాంబారు వడ్డిస్తుండడంతో విద్యార్థులు కడుపునిండా తిండి కూడా తినలేకపోతున్నారు. హాస్టల్లో డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. అసలు మనుష్యులు నివసించడానికి అనుకూలమైన పరిస్థితులు అక్కడ కనిపించడం లేదు. విద్యార్థులు తమ సమస్యలను తెలుపుతూ రాసిన లేఖను ఎస్ఎఫ్ఐ తరపున కలెక్టర్ చేతన్ కు స్పందనలో సమర్పించాము. కానీ సమస్యలు పరిష్కరించకుండానే పరిష్కరించినట్లు నాకు మెసేజ్ రావడం విడ్డూరంగా ఉంది. సమస్యలపై జిల్లా విద్యాశాఖ అధికారి, ప్రిన్సిపల్ రమేష్ బాబు ఇంతవరకు స్పందించకపోవడం బాధాకరం. ప్రిన్సిపల్ రమేష్ బాబు నిర్లక్ష్య ధోరణి విడనాడాలి. ఉన్నతాధికారులు ఇప్పటికైనా సమస్య పరిష్కరించకపోతే పుట్టపర్తికి వస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసి ఎస్ఎఫ్ఐ తరపున సమస్యలను ఆయన దృష్టికి తీసుకుపోతాం.

ప్రిన్సిపల్ రమేష్ బాబు వివరణ...

పాఠశాల హాస్టల్‌లో ఉన్న సమస్యలు నా దృష్టికి ఇప్పుడే వచ్చాయి. ప్రస్తుతం హాస్టల్లో విద్యార్థులు ఉన్నారు. కావున సంక్రాంతి సెలవుల్లో హాస్టల్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తాం.

విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను మార్చి ప్రమాదాలను అరికట్టండి

విశాలాంధ్ర–ధర్మవరం: పట్టణంలోని రంగా థియేటర్ పక్కన కింద ఉన్న ట్రాన్స్ఫార్మర్ వల్ల పలు ప్రమాదాలు జరుగుతున్నాయని, వెంటనే ఆ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను మార్చాలని సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు సిపిఐ నాయకులతో విద్యుత్ ఏడి నరసింహారెడ్డికు, డి–1 ఏఈ నాగభూషణం కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పాద చారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని, ఇటీవలే ఒక మహిళకు విద్యుత్‌షా కొట్టి ఒక చెయ్యి పూర్తిగా కాలిపోయిందని తెలిపారు. ఈ ట్రాన్స్ ఫార్మర్ వల్ల చుట్టుపక్కల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రోడ్డుకి ఆనుకొని ఉండడంతో , పాఠశాల,కళాశాలకు,వెళ్లే విద్యార్థులు, నడుచుకుంటూ వెళ్లే వారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలిపారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు ఆమహిళకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని అదేవిధంగా ఇప్పటికైనా (డిపి) ట్రాన్స్ ఫార్మర్ ను అక్కడ నుండి వెంటనే తొలగించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, వెంకటనారాయణ, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోల లక్ష్మీనారాయణ,చేనేత కార్మిక జిల్లా గౌరవాధ్యక్షులు వెంకటస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజా,పట్టణ నాయకులు బాల రంగయ్య, సురేష్, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి మెగా సెటిల్ టోర్నమెంట్

విశాలాంధ్ర–ధర్మవరం: పట్టణంలోని ఎమ్మార్సీ ఆవరణంలో (విద్యాశాఖ అధికారి కార్యాలయం) ఈనెల 11వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఐదు రోజులపాటు సంక్రాంతి మెగా సెట్టిల్ టోర్నమెంటును నిర్వహిస్తున్నట్లు టీచర్ జి. కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ షటిల్ టోర్నమెంట్ లో పాల్గొనేవారు ఈనెల తొమ్మిదవ తేదీలోపు నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రవేశపు రుసుము 300 రూపాయలు ఉంటుందని తెలిపారు. మ్యాచ్ ఉదయం 6 గంటలకే ప్రారంభమవుతుందని తెలిపారు. పదవ తేదీన ఉదయం 10 గంటలకు డ్రా తీయబడునని తెలిపారు. మెమొంటోలు ఇచ్చు దాతలు వడ్డే బాలాజీ–ధర్మారం క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు) అని తెలిపారు. బహుమతులను అఖిల్ కృష్ణ, ప్రేమ్సాగర్, శైలం లక్ష్మీనారాయణ ,సీతారామయ్య, రాజా, అనిల్ కుమార్, కృష్ణమోహన్లు ఇవ్వనున్నారని తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా 10,000 రూపాయలు, రెండవ బహుమతిగా 5000 రూపాయలు, మూడవ బహుమతిగా 3000 రూపాయలు నాలుగవ బహుమతిగా వెయ్యి రూపాయలు నగదు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి కలవారు ఈ టోర్నమెంట్ లో పాల్గొనాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9985256682 గాని 9515975003 గాని 9182521800కు సంప్రదించాలని తెలిపారు. ఈ మ్యాచ్లన్నీ కూడా ఎంఆర్సి క్రీడా మైదానంలో జరుగునని తెలిపారు.

మున్సిపల్ టీచర్స్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ అధ్యక్షులు ఎంపిక

విశాలాంధ్ర–ధర్మవరం: ఎంతో ఘన చరిత్ర ఉన్న ధర్మవరం మున్సిపల్ టీచర్స్ కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ (రి.నం.46/1975)కి అధ్యక్షులుగా సానే రవీంద్రరెడ్డి ఎన్నికయ్యారు. స్థానిక కోట మున్సిపల్ స్కూల్ నందు జరిగిన ఎన్నికలలో ఎన్నికల అధికారిగా ఎ.లక్ష్మీనారాయణరెడ్డి వ్యవహరించి, సొసై టీకి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యవర్గం 2030 వరకు కొనసాగుతుందని కమిటీలో అధ్యక్షులుగా ఎస్. రవీంద్రరెడ్డి ఉపాధ్యక్షులుగా ఎ.రమేష్ బాబు, సెక్రటరీగా ఆర్. రామకృష్ణ నాయక్ డైరెక్టర్లుగా ఎస్.ఆమానుల్లా, ఎం. రాంప్రసాద్, ఎం.అంజి నాయక్ పి. సాయి గణేష్‌లకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అధ్యక్షుడిగా ఎన్నికైన రవీంద్రరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ టీచర్ సొసైటీ పురోభివృద్ధికి కృషి చేస్తా నని, ఉపాధ్యాయుల ఆర్థిక అవసరాలుకు రూ. 3 లక్షలు సొసైటీ రుణంగా ఇస్తూ ఎప్పుడు తోడ్పాటు అందిస్తుందని తెలియజేశారు. సొసైటీ కి అధ్యక్షులుగా ఎన్నికైన ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి అయిన సానే రవీంద్ర రెడ్డికి, డైరెక్టర్లుగా ఎన్నికైన ఇతర నాయకులకి జిల్లాశాఖ అభినందనలు తెలియజేసింది.

సచివాలయలలో సిబ్బంది కొరత ప్రజా సేవలకు అంతరాయం

విశాలాంధ్ర–గుడిబండ: మండలంలో 15 గ్రామ సచివాలయాలలో 165 మంది ఉద్యోగులు అవసరం కాగా 81 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. మిగతా 84 పోస్టులు ఖాళీలుగా ఉన్నాయి. వివరాల్లోకి వెళితే మండలంలోని గ్రామపంచాయతీలలో ప్రజలు నిత్యం పలు సమస్యలపై గ్రామ సచివాలయానికి వస్తుంటారు. పూర్తిస్థాయిలో అధికారులు లేకపోవడంతో ప్రజాసేవకు అంతరాయం ఏర్పడుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు. సచివాలయం కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరిగి విసిగెత్తిపోయామని ప్రజలు వాపోయారు. ప్రతి సచివాలయంలో 11 మంది సచివాలము ఉద్యోగస్తులు ఉండాల్సిన చోట కేవలం ఇద్దరు ముగ్గురు అధికారులు ఉంటున్నారు. అలాగే పంచాయతీ కార్యదర్శులు, విలేజ్ రెవెన్యూ అధికారుల కొరత కూడా వేధిస్తోంది. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్తులో పెన్షన్లు రేషన్ కార్డులు నమోదు ప్రక్రియ ప్రారంభిస్తే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ఆస్కారం ఉంది. వెల్ఫేర్ అసిస్టెంట్లు డిజిటల్ అసిస్టెంట్లు లేనందున కొన్ని సచివాలయాల ప్రజలకు తీవ్ర అంతరాయం కలిగి అవకాశం ఉంది. గ్రామ సచివాలయాలలో సిబ్బంది తక్కువగా ఉండడంతో విధులు నిర్వహించే భారం ఎక్కువ అవుతుంది. ప్రజా సమస్యలు అలాగే ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలు నిర్వహించడంలో అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల అధికారులకు ప్రభుత్వ ఉన్నతాధికారులు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో తీవ్ర ఒత్తిడిలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య లను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని సచివాలయాలలో తగినంత సిబ్బందిని నియమించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా శెట్టిపి జయచంద్రా రెడ్డి ఎంపిక

విశాలాంధ్ర–ధర్మవరం: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శిగా ధర్మవరం పట్టణానికి చెందిన ప్రస్తుత శ్రీ సత్యసాయి జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు శెట్టిపి జయచంద్ర రెడ్డి ఎంపికయ్యారు. బుధవారం రోజున కాకినాడ నగరంలోని పి.ఆర్.గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నందు జరిగిన 17వ రాష్ట్ర స్వర్ణోత్సవ మహాసభల నందు యుటిఎఫ్ రాష్ట్ర నాయకత్వం ఏకగ్రీవంగా ఆయన్ను రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేయడం జరిగింది. శెట్టిపి జయచంద్రా రెడ్డి యుటిఎఫ్ కార్యకర్త స్థాయి నుండి ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యదర్శిగా, కోశాధికారిగా,గౌరవ అధ్యక్షులుగా,అధ్యక్షులుగా, ఉమ్మడి అనంతపురం జిల్లా ఎఫ్ ఏ పి టి ఓ చైర్మన్ గా పనిచేసి, ప్రస్తుతం శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఆయన ఉమ్మడి జిల్లాలో ఉత్తర ప్రాంతం (అనంతపురం జిల్లా) నుండి కాకుండా దక్షిణ ప్రాంతం (సత్యసాయి జిల్లా) నుండి 50 సంవత్సరాల తర్వాత మొట్టమొదటిసారి రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికవ్వడం పట్ల యుటిఎఫ్ధర్మవరం జోన్ నాయకులు రామకృష్ణ నాయక్, ఆంజనేయులు, లక్ష్మయ్య, అమర్నారాయణ రెడ్డి, రాంప్రసాద్, హరికృష్ణ, బిల్లే రామాంజనేయులు, సాయి గణేష్, రామాంజనేయులు, హరిశంకర్, మేరీవర కుమారి, లతాదేవి, నాగేంద్రమ్మ, రమీజాబీ, నాగిరెడ్డి, జనార్ధన్, కిషోర్, మైనుద్దీన్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

బీజేపీ పట్టణ అధ్యక్షునికి సన్మానం

విశాలాంధ్ర–ధర్మవరం: ధర్మవరం బిజెపి పట్టణ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన జింకా చంద్రశేఖర్‌ని పట్టణంలోని మార్కండేయ దేవాలయంలో పద్మశాలి కులస్తులు ఘనంగా సన్మానించారు. పద్మశాలి సంఘం అధ్యక్షులు పుత్త రుద్రయ్య,జింకా నాగభూషణం మార్కండేయ దేవాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి బిజెపి పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పద్మశాలిలు రాజకీయంగా ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. కులసంఘం నాయకులు గుర్రం లక్ష్మీనారాయణ, ఊట్ల నరేంద్ర, భాస్కర్,బుధవారపు శీనా,జింకా శంకర,కాకి రామకృష్ణ, కాంచు రెడ్డెప్ప,కాంచు వెంకటేష్,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ సాయి కాళేశ్వర్ జయంతి

విశాలాంధ్ర–పెనుకొండ: పెనుకొండ మండల కేంద్రానికి చెందిన ఆధ్యాత్మికవేత్త షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ అధినేత స్వర్గీయ డాక్టర్ సాయి కాళేశ్వర్ 52 వ జయంతి సందర్భంగా బుధవారం వృద్ధులకు కంటి,చెవి,ఇలా అన్ని వ్యాధులకు విదేశాల వైద్య నిపుణుల ద్వారా మెడికల్ క్యాంపు ను నిర్వహించారు. ఆయన జయంతి సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ నిర్వాహకులు శిల్ప తెలిపారు. అలాంటి మహానుభావులు మన రాయలసీమలో పుట్టడం మన అదృష్టం అని ఆమె తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, గురువారం 09, జనవరి 2025

రైతులను ఆదుకోవాల్సిందే..

మీరు ఆదుకోకపోతే.. రైతులు అనేక ఇబ్బందులు పడతారు
కేంద్ర కరవు బృందానికి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి

విశాలాంధ్ర-రాప్తాడు: వర్షాలు సకాలంలో కురవక మాత్రాం తంలో రైతులు తీవ్రంగా నష్టపోయారని వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత కేంద్ర కరవు బృందాన్ని కోరారు. రాప్తాడులో బుధవారం సాయంత్రం ఇంటర్ మినిస్టీరియల్ కేంద్ర బృందం సభ్యులు డెవలప్మెంట్ జయంతి కనోజియా, హైదరాబాద్ డీటీఈ ఆఫ్ ఆయిల్ సీడ్స్ డెవలప్మెంట్ డైరెక్టర్ డా.కె.పొన్నుసామి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,ఎమ్మెల్యే పరిటాల సునీత తదితరులు పర్యటించారు. ముందుగా రైతు కొండప్ప పొలంలో కరవు పరిస్థితిని పరిశీలించి జరిగిన పంట నష్టం గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ జిల్లాలో ప్రధాన పంట అయిన వేరుశెనగకు తీవ్ర వర్షాభావం వలన నష్టం వాటిల్లిందన్నారు. కీలకమైన సమయంలో 58రోజుల పాటు వర్షాలు రాలేదన్నారు. ఆ తర్వాత వర్షాలు వచ్చి పంట పచ్చగా మారినా లోపల విత్తనం లేకుండా పోయింది. కందిపంట కీలక దశలో ఉన్న సమయంలో వర్షాలు ఎక్కువై తెగుళ్లు వ్యాపించి రైతులు తీవ్రంగా నష్టయారన్నారు. పప్పుశెనగ, టమోటా పంటలది కూడా దాదాపు ఇదే పరిస్థితన్నారు. వర్షాల ఆధారంగా కరవు ప్రాంతాలు చూడవద్దన్నారు. ఆత్మకూరు, చెన్నేకొత్తపల్లి మండలాల్లో పంట నష్టం తీవ్రంగా ఉందని వాటిని కూడా కరవు మండలాల జాబితాలో చేర్చాలన్నారు. పీఏబీఆర్ ద్వారా రాప్తాడు, ధర్మవరం ప్రాంతాలకు సరిగా నీరందడం లేదన్నా రు. వర్షాలు బాగా వచ్చి రిజర్వాయర్ లో నీరు ఉన్నా తమ ప్రాంతాల్లోని చెరువులకు నీరందించలేదన్నారు. ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గానికి ప్రతిసారి అన్యాయం జరుగు తోందన్నారు. జిల్లా కలెక్టర్ ఈసారైనా తమ ప్రాంతానికి పూర్తి స్థాయిలో నీరు వచ్చేలా చూసి 2టీఎంసీలు అదనంగా నీరు కేటాయించాలని కోరారు. అనంతపురం జిల్లా వంటి ప్రాంతంలో 20ఎకరాలు ఉన్నా ఆ రైతును ధనిక రైతుగా చూడలే మన్నారు. పైగా వారికొచ్చే నష్టం ఎక్కువగా ఉంటుందన్నారు. అందుకే ఈ ప్రాంతంలో 10ఎకరాలు ఉన్న రైతులకు కూడా డ్రిప్, స్ప్రింక్లర్లు 90శాతం సబ్సిడీతో ఇవ్వాలన్నారు. నీటి విషయంపై కలెక్టర్ మాట్లాడుతూ పీఏబీఆర్ నీటి ప్రవాహం తగ్గిన విషయంలో వెంటనే వెళ్లి పరిశీలించాలని ఆర్డీఓ కేశవనాయుడుని ఆదేశించారు. ఆయన గోళ్లపల్లి సమీపంలోని పీఏబీఆర్ కాల్వలో ప్రవాహన్ని పరిశీలించారు. నీరు ఎంత మేర వస్తోంది, ఎందుకు ప్రవాహం తగ్గిందన్న అంశాల గురించి కలెక్టర్ కు వివరించనున్నట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో రాప్తాడు సర్పంచ్ సాకే తిరుపాలు కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీన తదితరులు ఉన్నారు.

నష్టపోయిన రైతులకు న్యాయం చేయండి

విశాలాంధ్ర-ముదిగుబ్బ : శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలం లోని జొన్నలకొత్త పల్లి గ్రామానికి కేంద్రం బృందం విచ్చేయడం జరిగింది. యిక్కడ ఏర్పాటు చేసిన ఈ సభ ప్రాంగణంలో పలు గ్రామాల రైతులు కేంద్ర బృందం ఎదుట తమ ఆవేదనను తెలియపరిచారు. మండల కూటమి నాయకులు మాట్లాడుతూ కరువు బారిన పడిన రైతులకు సహాయ సహకారాలు అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముదిగుబ్బ పెద్ద మండలం అని,చాలా కరువు మండలం అని సకాలంలో వర్షాలు పడక రైతన్నలు వ్యవసాయంలో నష్ట పోతున్నారని మండల కూటమి నాయకులు కేంద్ర బృందం సభ్యులకు తెలిపారు. వ్యవసాయం ,పండ్ల తోటలు బోర్లలలో నీరు లేక నారైతు బంధువులు చాలా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. రైతు సోదరులు వేసిన అన్ని పంటలలో నష్ట వాటిల్లడంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇలా జరగకుండా కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముదిగుబ్బ మండలాన్ని ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించడంతొ మండలాన్ని ఆదుకోవాలని కోరారు. ఇంకా పలురకాల పంటలకి నష్ట పరిహారం ఇవ్వాలని, వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ఇలా పలు అంశాలును రైతుల తరపున మండల కూటమి నాయకులు కేంద్ర బృందం సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో కేంద్ర కరువు బృందం సంబందించినఅన్ని శాఖలకు సంబందించిన ప్రభుత్వ అధికారులు, మండలంలోని ప్రభుత్వ అధికారులు,ప్రజాప్రతినిధులు,మండలం లోని రైతులు,జకే పల్లి గ్రామ ప్రజలు, పలువురు కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్ మినిస్ట్రియల్ సెంట్రల్ టీం పర్యటన

విశాలాంధ్ర బ్యూరో అనంతపురం : రాప్తాడు గ్రామ పరిధిలో బుధవారం సాయంత్రం ఇంటర్ మినిస్ట్రియల్ సెంట్రల్ టీం సభ్యులు జయంతి కనోజియా, డాక్టర్ కె.పొన్నుసామి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, ఎమ్మెల్యే పరిటాల సునీత, తదితరులతో కలిసి పర్యటించారు. ముందుగా రైతు కొండప్ప పొలంలో కరువు పరిస్థితిని ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం పరిశీలించగా, క్షేత్రస్థాయిలో పంటల పరిస్థితి, నష్టం, ఇతర వివరాలను జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఈ సందర్భంగా రైతు కొండప్ప మాట్లాడుతూ, తాను ఐదు ఎకరాల పొలంలో వేరుశనగ పంట సాగుచేసి నష్టపోయానని, ప్రత్యామ్నాయ పంటగా ఉలవ, కంది పంటలు సాగుచేసినా అది కూడా అందలేదని, ఆవేదన చెందుతూ తమను ఆదుకోవాలని కోరారు. అనంతరం రైతులతో కేంద్ర బృందం సమావేశం నిర్వహించింది. బండమీద పల్లి గ్రామానికి చెందిన రైతు శ్రీనివాస్ మాట్లాడుతూ, తాను ఐదు ఎకరాలలో వేరుశనగ పంట సాగు చేశానని, మొదట వర్షం బాగా పడిందని తర్వాత వర్షాలు రాక పిందె దశలో ఉన్నప్పుడే పంట పోయిందన్నారు. పంట తొలగించే సమయానికి పశువులకు మేత కూడా దక్కలేదన్నారు. ఎకరాకు 40,000 రూపాయల పరిహారం వచ్చేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీంని

అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కలిసి కరువుతో అనంతపురం జిల్లా రైతులు తీవ్రంగా నష్టపోయారని, జిల్లా రైతులను ఆదుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర కరువు బృందం పర్యటించి క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను తెలుసుకుందన్నారు. ఖరీఫ్ - 2024 కరువు పరిస్థితులపై వ్యవసాయ అనుబంధ, ఇతర శాఖల అధికారుల నుంచి పూర్తి వివరాలను ఆరా తీశారని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల మానవ ప్రయత్నాలు విఫలమవుతాయని అప్పుడు కేంద్ర బృందాలు వచ్చి ఆదుకుంటాయన్నారు. కేంద్ర బృందానికి జిల్లా కరువు నివేదిక అందించడం జరిగిందని, నేడు రాష్ట్ర సీఎం చంద్రబాబు వివిధ శాఖల రాష్ట్ర ఉన్నతాధికారులతో కేంద్ర కరువు బృందం సమావేశం అవుతుందన్నారు. అనంతరం కేంద్ర బృందం కేంద్రానికి నివేదిక అందిస్తుందన్నారు. జిల్లాలో ఖరీఫ్ - 2024 కరువు పరిస్థితులకు సంబంధించి మొత్తం రూ. 112.05 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరడం జరిగిందన్నారు. కేంద్ర బృందం పర్యటనను విజయవంతం చేయడం పట్లఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ, ఆర్డీవో కేశవనాయుడు, గ్రామ సర్పంచ్ తిరుపాల్, డ్వామా పిడి సలీమ్ భాష, సిపిఓ అశోక్ కుమార్, ఉద్యాన శాఖ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఏ డి ఏ రవికుమార్, తహసిల్దార్ పి విజయ కుమారి, ఏవో శేఖర్ రెడ్డి, టిడిపి కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీన, వ్యవసాయ సంబంధిత శాఖ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం సమాజం కోసం పోరాటం ఆగదు

విశాలాంధ్ర - అనంతపురం రూరల్ : ముస్లిం సమాజం కోసం, అభివృద్ధి కోసం తమ పోరాటం ఆగదని జామియా మసీద్ పరిరక్షణ సమితి సభ్యులు షేక్ మన్సూర్ పేర్కొన్నారు. నగరంలోని స్థానిక ప్రెస్ క్లబ్ నందు బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షేక్ మన్సూర్ మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తుల అభివృద్ధికి ముతవల్లి షకీల్ షఫీ చేసిన కృషి ఏంటో చెప్పాలన్నారు. భారతదేశంలోని ఉన్నత పదవులకు కూడా ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలు జరిగితే.. ముతవల్లి పదవికి ఎందుకు ఎన్నికలు జరపడం లేదని ప్రశ్నించారు. 41ఏళ్లుగా షకీల్ షఫీ కుటుంబమే ముతవల్లిగా కొనసాగుతోందని ఆరోపించారు. క్రికెట్ డాన్సులు తప్ప, ముస్లిం సమాజానికి ఏం చేశావని మన్సూర్ ప్రశ్నించారు, వక్ఫ్ ఆస్తుల నుంచి ప్రతినెల వస్తున్న బాడుగ ఏం చేశారో సమాధానం చెప్పాలని, ఈద్గా మసీద్ రూంలు పదివేల రూపాయలకే బాడుగకు ఇచ్చి.. తన సొంత బిల్డింగులకు మాత్రం షకీల్ షఫీ 25వేల రూపాయల బాడుగ వసూలు చేస్తున్నారని దుయ్యబట్టారు. తమ పోరాటం ముస్లిం సమాజం కోసమని, తమ స్వంత ప్రయోజనాల కోసం కాదని మన్సూర్ స్పష్టం చేశారు. షకీల్ షఫీ కుటుంబం 1993 నుండి మాపై తప్పుడు కేసులు పెడుతూ.. వేధిస్తున్న మేము ఎప్పుడు భయపడలేదని పేర్కొన్నారు. సైకిల్ చెపిపై ఎవరైనా విలేకరుల సమావేశం పెడితే కేసులు పెట్టడం, బెదిరింపులకు గురి చేయడం తగదని, మీరు ఎన్ని కేసులు పెట్టినా ముస్లిం సమాజం కోసం మా పోరాటం ఆగదని తెలియజేశారు.

భవత పాఠశాలను సదర్శించిన ఎంఈఓ

విశాలాంధ్ర-గార్లదిన్నె: మండల కేంద్రంలోని భవిత పాఠశాలను టి.వెంకటరమ ణ నాయక్ మండల విద్యాశాఖ అధికారి గార్లదిన్నె బుధవారము సందర్శించ డమైనది. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఈభవిత పాఠశాలను మండల కేంద్రంలో ఏర్పాటు చేయడమైనది. ఇందులో ప్రతి బుధవారము రోజు మొత్తం ఆర్తో మరియు న్యూరో వైకల్యం గల పిల్లలకు పూర్తి ఉచితంగా ఫిజియోథెరపీ చేయబడుతుంది. ఈ అవకాశమును మండలంలో గల తల్లిదండ్రులు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వినియోగించుకోవాల్సిందిగా తెలియజేయడమైనది. అదేవిధంగా ఈ విద్యా సంవత్సరము 2024 -25 లో భవిత కేంద్రం ద్వారా నమోదైన 55 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వం ద్వారా వివిధ పథకాల ద్వారా 1,66,000 /- రూపాయలు లబ్ది చేకూరింది. ఈ అవకాశాన్ని మండలంలో గల ప్రత్యేక అవసరాలు గల తల్లితండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడమైనది. భవిత కేంద్రం ద్వారా 0- 18 సంవత్సరాలు గల ప్రత్యేక అవసరాల పిల్లలని నమోదు చేసుకుని వారికి విద్యా తో పాటు ఫిజియోథెరపీని కూడా ఉచితంగా అందజేస్తారు. అదేవిధంగా ప్రభుత్వం నుంచి వచ్చేటువంటి పథకాలను కూడా అమలు చేసి లబ్దిలను చేకూరుస్తారు. కావున ప్రత్యేక అవసరాల పిల్లలందరినీ కూడా భవిత కేంద్రంలో నమోదు చేయవలసిందిగా తల్లిదండ్రులకు తెలియజేయడమైనది.

మాజీ ఎంపీటీసి మల్లికను పరామర్శించిన నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని కోడిపల్లి మాజీ ఎంపిటిసి మల్లికార్జున ద్విచక్ర వాహనంలో వెళ్లుతూ ప్రమాదంలో గాయపడిన విషయం తెలిసిందే. బుధవారం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కోడిపల్లి గ్రామంలోని మాజీ ఎంపీటిసి మల్లికార్జున ఇంటికి వెళ్లి పరామర్శించారు. జనవరి 1న నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామికి శుభాకాంక్షలు తెలుపడానికి మాజీ ఎంపీటిసి మల్లికార్జున తన ద్విచక్ర వాహనం లో వెళ్లుతూ రోడ్డు ప్రమాదంలో ఎడమ కాలుకు బలంగా దెబ్బలు తగలడంతో తుమకూరు లోని హేమావతి ఆసుపత్రి లో శస్త్ర చికిత్స లు చేయించుకొని స్వగ్రామానికి రావడం తో మాజీ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి మండల నాయకులతో కలిసి పరామర్శించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ ఉమేష్,కన్వీనర్ కుమార్ స్వామి,రోళ్ల మండల కన్వీనర్ దాసిరెడ్డి జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు రమేష్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్,సర్పంచ్ నరసింహమూర్తి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ట వేడుకలు



విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శ్రీనివాస నగర్‌లో వెలిసిన లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో భాగంగా రెండవ రోజు అత్యంత వైభవంగా కమిటీ ఆధ్వర్యంలో భక్తాదులు దాతలు అర్చకులు నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. తొలి రోజు మంగళవారం కలసస్థాపన రక్షాబంధన పుణ్యాహవాచనం మొదలుకాగా, రెండవ రోజు బుధవారం మోహన్ స్వామి ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు రాజేష్ ఆచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు తోపాటు క్షీర జలదివాసము, విఘ్నేశ్వర హెూమం, నవగ్రహ హెూమం, వివిధ హెూమాలు ధాన్యాధివాసము, కర్త పూజ, యంత్ర స్థాపన,మంగళ వాయిద్యాలు వేదమంత్రాల నడుమ నిర్వహించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ వేడుకలు 11వ తేదీతో ముగిస్తాయని కమిటీ వారు తెలిపారు. ఈనెల 9వ తేదీన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ వేడుకలు అత్యంత వైభవముగా నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. విగ్రహ దాతలైన బివి.రమణమ్మ, సాయినాథ్ (అధ్యాపకులు) దంపతులుగా వచ్చి పూజలో పాల్గొనడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్, ధర్మకర్త చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, కార్యదర్శి జింకా రాజేంద్రప్రసాద్ కోశాధికారి చెన్నం శెట్టిశ్రీనివాసులు,రమేష్ కుమార్,శ్రీవారి సేవకులు, పాల్గొన్నారు.

తల్లికి వందనం పథకాన్ని అమలు చెయ్యాలి

విశాలాంధ్ర-ధర్మవరం : తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని, 85 లక్షల తల్లులను మోసం చేసిన కూటమి ప్రభుత్వం సమాధానం ఇవ్వాలని పి.ఎస్.యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని బీఎస్ఆర్ బాలుర పాఠశాల వద్ద తల్లికి వందనం అమలు చేయాలి అని విద్యార్థులతో కలిసి పిఎస్‌యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యార్థులకి తల్లిదండ్రులకి యువగళం పాదయాత్రలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మేనిఫెస్టోలో తల్లికి వందనం ఇస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఈ విద్యా సంవత్సరం కాకుండా వచ్చే విద్యా సంవత్సరం నుండి తల్లికి వందనం అమలు చేస్తామని నిర్ణయాన్ని తప్పుపట్టారు. కూటమి ప్రభుత్వ మాటలు నమ్మి లక్షల మంది తల్లులు పెంచుకున్న ఆశలను అడియాశలు చేశారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో పిఎస్‌యు పట్టణ అధ్యక్షులు నందకిషోర్, భరత్, సురేష్ పాల్గొన్నారు.

పెటా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-ధర్మవరం: పేటా ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ హర్షవర్ధన్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జంతువులు, పక్షుల పట్ల ప్రస్తుత సమాజం మెలుగుతున్న విధానం మరియు వాటి సంరక్షణ కోసమై పెటా సంస్థ అంతర్జాతీయంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. మనుష్యులతో పాటుగా ఈ ప్రకృతిలో ఉండే ప్రతి జీవికి బ్రతికే హక్కు ఉన్నదని అవి జంతువులైనా లేక పక్షులైనా వాటిని సంరక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉంటుందని వారు తెలిపారు. ఎక్కడైనా అనాథ జంతువులు కనబడితే వాటిని సంరక్షించే సంస్థలు ఎన్నో ఉన్నాయని, మనం గమనించి వారికి తెలియపరిస్తే చాలు అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెటా సంస్థ కోఆర్డినేటర్లు, కళాశాల ఇన్చార్జి రమేష్, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సవితమ్మ మెగా క్రికెట్ టోర్నమెంట్లో రాణిస్తున్న ఆటగాళ్లు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నందు సవితమ్మ మెగా క్రికెట్ టోర్నమెంట్స్ ప్రారంభమయ్యాయి. బుధవారం మొదట బ్యాటింగ్ చేసిన పెనుకొండ కళాశాల జట్టు నాలుగు వికెట్లు కోల్పోయి 184 పరుగులు సాధించింది. అనంతరం రెండో బ్యాటింగ్ చేసిన సన్రైజ్ 8 వికెట్లకే 118 పరుగులు సాధించి ఓడిపోయారు,ఇందులో 43 బంతుల్లో 12 సిక్సర్స్ 5ఫోర్లు సాధించి నందుకు గాను మూర్తికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఇవ్వడం జరిగిం ది. అదేవిధంగా గేమ్ చేంజర్ గా పవన్,కి ఇవ్వడం జరిగింది, సవితమ్మ మెగా క్రికెట్ టోర్నమెంట్లో ఆటగాళ్లు బాగా రాణించి తమ యొక్క ప్రతిభను కనబరుస్తున్నారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ సాధించిన మూర్తికి పలువురు అభినందనలు తెలిపారు. గెలిచిన టీముకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ జనవరి 15వ తేదీ పుట్టిన రోజు సందర్భంగా బహుమతులు చేస్తారని నిర్వాహకులు తెలిపారు.

త్వరగ తిన రహదారిని ఏర్పాటు చేస్తున్న యాదవ్

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల కేంద్రంలోని తుమ్మలకుంట క్రాస్ నుండి చిలమత్తూర్ అంబేద్కర్ విగ్రహం వరకు త్వరగ తిన రహదారిని ఏర్పాటు చేసిన టిడిపి సీనియర్ నాయకుడు జడ్పిటిసి అనూష మామ నాగరాజు యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలయ్య ఆదేశాలు మేరకు, మండలంలో రహదారులు ప్రయాణికులకు అనుకూలంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు,రహదారులను వేస్తున్నామన్నారు. దీంతో ఆయా గ్రామ ప్రజలు తారు రహదారులు పూర్తికావస్తుండడంతో ఆనందం వ్యక్తం చేశారు.

రాష్ట్ర ఉపాధ్యాక్షుడిని సన్మానించిన బాలేపల్లి రాజు

విశాలాంధ్ర-గుడిబండ: మడకశిర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మర్యాదపూర్వకంగా కలిసినట్లు టిఎన్టియుసి అధ్యక్షుడు బాలేపల్లి రాజు తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్,జిల్లా లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్, రాష్ట్ర తెదేపా ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామిని కంబళి హారంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు నారాయణప్ప, మాంతేష్, మాజీ ఎంపీటీసీ పురుషోత్తం తదితర తెదేప నాయకులు పాల్గొన్నారు.

వికలాంగుల పింఛన్లు తనిఖీ

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల పరిధిలోని తలమర్ల, మీర్జాపురం, నాగిరెడ్డిపల్లి, గ్రామాల్లో మూడవ రోజు టీమ్ మెంబర్లు ఇర్షాద్ అహ్మద్, హర్షద్ సలీం, డాక్టర్ సునీల్,వీరి ఆధ్వర్యంలో ఈ తనిఖీలు బుధవారం నిర్వహించారు. ఆ గ్రామాల్లో 22 ఫించనులను లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి వారి యొక్క స్థితిగతులను పరిశీలించి వాటిని ఆన్లైన్లో పొందుపరిచామన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న ఈ పింఛన్లను త్వర తిగతిన పూర్తి చేసి వాటి వివరాలను ఆన్లైన్లో పొందుపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ఏపీడి నారాయణ, సచివాలయ కార్యద ర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

మనుస్ డాన్స్ అకాడమీ వార్షికోత్సవ సంబరాలు

విశాలాంధ్ర-కదిరి: పట్టణంలోని బాలికల పాఠశాల సమీపంలో ఉన్న మనుస్ డాన్స్ నిర్వాహకులు డాక్టర్ తేపల్లె మనోహర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ ఆరుద్ర శ్రీనివాస్, ప్రముఖ ఆస్ట్రాలజర్ కుంచెపు గంగరాజు నటరాజ స్వామికి పూజలు ప్రారంభించారు. మనుస్ డాన్స్ అకాడమీ స్థాపించి మూడు సంవత్సరాల కాలంలో కదిరి ప్రాంతాల విద్యార్థులను జిల్లా,రాష్ట్ర జాతీయ స్థాయిలో ఎన్నో కళా వేదికల మీద నృత్య ప్రదర్శనలో పాల్గొని ఈ ప్రాంతానికి ఎనలేని కీర్తిని తీసుకువచ్చారని కొనియాడారు. కళారంగంలో చేస్తున్న సేవలకు,శ్రీ పద్మావతి ట్రస్ట్‌కు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వడ్డే బాబు,రామకృష్ణ,కృష్ణమోహన్ రెడ్డి మాస్టర్స్ చిన్ను,వినోద్ పాల్గొన్నారు.

ఉల్లాసంగా సంక్రాంతి సంబరాలు..

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల కేంద్రంలోని ప్రభుత్వ డైట్ కళాశాల నందు బుధవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు భాగంగా ఉల్లాసంగా ఉత్సాహంగా సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, సంక్రాంతి విశిష్టతను తెలుపుతూ, కోలాటం, భోగి మంటలు, వివిధ రకాల ఆటపాటలతో అలరించారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటేనే సంప్రదాయ పండుగని, ఇలాంటి కార్యక్రమం విద్యార్థుల్లో స్నేహ పూర్వక సంబంధాలు నెలకొల్పుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, విద్యాసంస్థల అధినేత పెద్దరాశసు సుబ్రహ్మణ్యం, అధ్యాపకులు రామకృష్ణ, లక్ష్మీనారాయణ రెడ్డి, శ్రీనివాసులు, హరినాథ్ రెడ్డి, ఫ్రాన్సిస్,రాధిక, నీలిమ, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలో ఈనెల15 తేదీన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, జన్మదినాన్ని పురస్కరించుకొని పెనుకొండ పట్టణం లోని శ్రీ వాసవి ధర్మశాల కళ్యాణమండపం నందు కిమ్స్ సవేరా హాస్పిటల్ వారి సౌజన్యంతో ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని , ఎన్ డి ఏ కూటమి నాయకులు ఆర్గనైజర్ లు రంగేపల్లి రమణ, శ్రీరాములు, శరణ్య పేర్కొన్నారు. ఈ ఉచిత మెడికల్ క్యాంప్ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, పట్టణ ప్రజలు, మీడియా సోదరులు అందరూ భాగస్వాములై ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొనే విధంగా తెలియజేయాలని కోరడమైనది.అనంతరం మెడికల్ క్యాంప్‌కు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు,ఈ కార్యక్రమంలో నాయకులు రమణమ్మ,చంద్రకాంతమ్మ, శ్రీదేవి, మంజుల, కురబ నంజుండ, బోయ నంజుండ,పులుగూర శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, చెంద్రాయుడు, సోము ,జిలాన్, మాధవరెడ్డి ఫైజాన్, సాయి రమేష్ గోపాల్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం గ్రామ రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని తూట్రాళ్లపల్లె గ్రామంలో తహసిల్దార్ ప్రతాపరెడ్డి గ్రామ రెవెన్యూ సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ రెవిన్యూ సదస్సులో అధికారులు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు, రైతులకు ఉన్నటువంటి భూ సమస్యల పరిష్కారం కొరకు గ్రామ పరిధిలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించే దిశగా ఈ రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి తెలిపారు. రెవెన్యూ సదస్సులో రైతులు వివిధ భూ సమస్యలపై అర్జీలు 40 వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య సర్పంచ్ సంజీవ రాయుడు, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు ఆర్ఐ కిష్టప్ప పంచాయతీ కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి రెవిన్యూ సిబ్బంది ,సచివాలయ సిబ్బంది, ఇతర శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర-రొళ్ల: గ్రామాల్లో నెలకొన్న రైతుల భూసమస్యలను పరిష్కరించడానికి కోసం భూ రెవిన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ షేక్షావలి పేర్కొన్నారు గురువారం మండల పరిధిలోని దొడ్డేరి గ్రామంలో ప్రజలతో కలిసి అధికారులు గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు.రెవెన్యూ సదస్సులో రెవిన్యూ పరమైన భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ సదస్సును నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అనంతరం ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. వీటిని 45రోజుల్లో పరిష్కారానికి చొరువ తీసుకుంటామని రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ గిరియప్ప,మండల సర్వేయర్ కిరణ్,ఈ.ఓ.ఆర్.డి బాబురావు,వీఆర్వో వేణుగోపాల్ నరసింహమూర్తి,పంచాయతీ కార్యదర్శి శ్రీనాథ్,తెదేపా మండల కన్వీనర్ దాసిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గుత్తి : గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థి విద్యార్థులకు బుధవారం యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దవడుగూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రామసుబ్బయ్య హాజరైనారు. ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ ర్యాగింగ్, డ్రగ్స్ మత్తులో యువత పడొద్దు అని అన్నారు అలాగే వీటి వలన కలిగే దుష్పరిణామాలను చెప్పారు అలాగే వీటికి చట్టంలో ఉన్న శిక్షలను తెలియపరిచారు. ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్, మొదటి సంవత్సరం విభాగాధిపతి డాక్టర్ హరిప్రియ,ప్రొఫెసర్ నరసింహులు, యాంటీర్యాగింగ్ విభాగాదిపతి అనంతగుప్త, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉర్దూ విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ

విశాలాంధ్ర - హిందూపురం : క్రమశిక్షణ పట్టుదలతో పదవ తరగతిలో మంచి మార్కుల శాతం సాధించాలిలని, కస్తూరిబా గాంధీ పాఠశాల యందు బుధవారం ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో, ఉర్దూ విద్యార్థులకు ఉర్దూ మాధ్యంలో పదవ తరగతి స్టడీ మెటీరియల్స్ ఎం ఈ ఓ.గంగప్ప, డీఈ. రమేష్ కుమార్ చేతుల మీదుగా పంపండి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం. మాధవి, ఉర్దూ అసోసియేషన్ టీచర్లు ఇమ్రాన్, అన్సర్, ఇమ్రాన్, కౌన్సిలర్లు ఆదిల్ ఇర్షాద్, అహ్మద్, అయూబ్, నాయకులు అమర్నాథ్, డైమండ్ బాబా,అజ్మతుల్లా, అన్సర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను పరిశీలించిన ఆర్డీవో

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల పరిధిలోని మర్రికొమ్మదిన్నె పంచాయతీలోని సర్వేనెంబర్ 179 లో వున్న ప్రభుత్వ భూమిని కదిరి ఆర్డీవో వీవీఎస్ శర్మ బుధవారం పరిశీలించారు. సర్వేనెంబర్ 179లో మొత్తం 2700 ఎకరాలు భూమి వున్నదని,అటవీ శాఖకు,రైతులకు పోగా ఒక వేయి ఎకరాలు ప్రభుత్వ అధీనంలో ఉన్నదని తహసీల్దార్ దేవేంద్ర నాయక్ తెలిపారు. రెవెన్యూ సదస్సులో 26 అర్జీలు... బుధవారం వెలిచలమల గ్రామంలో రెవెన్యూ సదస్సులు ముగిశాయి. ఈ సదస్సులో మొత్తం 26 అర్జీలు వచ్చాయని,ఎక్కువగా భూ సమస్యలపైనే వినతులు అందాయని తహసీల్దార్ దేవేంద్ర నాయక్ తెలిపారు. వచ్చిన ప్రతి అర్జీని పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ జిలాని,కూటమి నాయకులు రామమోహన్,రవి నాయక్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.